# ఈరోజు తెలంగాణ

ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : టి రామకృష్ణ | సంపుటి : 01 | సంచిక : 117 బుధవారం 21-5-2025


# భారత్‌కు ముప్పుగా మారిన త్రీ బ్రదర్స్!



## ఆ దేశాలు ఏంటి? ఎలాంటి ముప్పు పొంచి ఉంది?

**పాకిస్తాన్, టర్కీ, అజర్‌బైజాన్ దేశాల మధ్య ఏర్పడిన "త్రీ బ్రదర్స్ అలయన్స్" భారతదేశానికి కొత్త భద్రతా ముప్పును కలిగిస్తోంది. ఈ కూటమి రాజకీయ, ఆర్థిక, సైనికంగా బలపడుతూ కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తోంది. అయితే ఈ ముమ్మును ఎదుర్కొనేందుకు భారత్ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇరాన్, ఆర్మేనియాతో సంబంధాలను బలోపేతం చేస్తూ ఈ ముప్పును అధిగమించేందుకు భారత్ పావులు కదుపుతోంది. భారతదేశం ఒక కొత్త ప్రమాదకరమైన ముప్పును ఎదుర్కొంటోంది. పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సరికొత్త ముప్పు బహిర్గతమైంది. ఆ ముప్పు పేరే "త్రీ బ్రదర్స్ అలయన్స్". దేశ విభజన సమయం నుంచి శత్రు వైఖరితో ఉన్న పాకిస్తాన్ అందులో ఒకటి. పాక్ వైఖరి తెలుసు కాబట్టి ఆ దేశం నుంచి ఎదురయ్యే ముప్పు గురించి కూడా స్పష్టమైన అవగాహన ఉంది. కానీ ఇప్పుడు త్రీ బ్రదర్స్ కూటమిలో పాకిస్తాన్‌కు అండదండలు అందిస్తున్న సోదర దేశాలు టర్కీ అజర్‌బైజాన్‌తో కొత్త ముప్పు ముంచుకొచ్చింది.**

అందులో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైనిక కూటమిలో సభ్యదేశంగా ఉన్న టర్కీ వైఖరే యావద్దేశాన్ని తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. ప్రజలు స్వచ్ఛందంగా ఆ దేశంతో సంబంధాలు తెంచుకుంటుండగా.. భారత ప్రభుత్వం ఆచితూచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. పాకిస్తాన్, టర్కీ, అజర్‌బైజాన్‌లు కలిసి భారతదేశాన్ని సవాలు చేయడానికి ఒక బలమైన కూటమిని ఏర్పాటు చేశాయి. ఈ కూటమి గత నాలుగేళ్లుగా రాజకీయ, ఆర్థిక మరియు సైనిక సంబంధాలను బలోపేతం చేసుకుంటూ ముందుకెళ్తోంది.

**త్రీ బ్రదర్స్ అలయన్స్ ఏర్పాటు – దాని లక్ష్యాలు**

2021లో అజర్‌బైజాన్ రాజధాని బాకులో జరిగిన ఒక ముఖ్యమైన సమావేశంలో పాకిస్తాన్, టర్కీ, అజర్‌బైజాన్ అధినేతలు కలిసి తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలోనే "త్రీ బ్రదర్స్ అలయన్స్" పేరుతో ఒక అనధికారిక కూటమి ఏర్పడింది. ఈ మూడు దేశాల మధ్య చారిత్రాత్మక, సాంస్కృతిక సంబంధాలున్నాయి. టర్కీ, అజర్‌బైజాన్ దేశాలు టర్కిక్ (తురుష్కులు) వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. ఇక ఈ మూడు దేశాలను కలిపే కీలకమైన అంశం మతం. ఈ మూడూ మెజారిటీ ఇస్లామిక్ దేశాలు.

టర్కీ అధ్యక్షుడు రెసెప్ ఎర్డోగాన్ ఈ కూటమి వెనుక ప్రధాన శక్తిగా ఉన్నారు. టర్కీ ప్రభావాన్ని విస్తరించడానికి, ఎర్డోగాన్ తన దేశంతో సన్నిహిత సంబంధాలు కలిగిన దేశాలతో సహకారాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కూటమి మూడు దేశాలకు పరస్పర ప్రయోజనాలను అందించింది. ఉదాహరణకు, 2020 నాగోర్నో-కరబాఖ్ సంఘర్షణలో అజర్‌బైజాన్ దేశానికి టర్కీ సైనిక మద్దతు అందించింది. ఫలితంగా ఆర్మేనియాపై అజర్‌బైజాన్ విజయం సాధించడంలో సహాయపడింది. అదేవిధంగా, 1950ల నుండి పాకిస్తాన్ టర్కీతో సన్నిహిత రక్షణ సంబంధాలను కలిగి ఉంది. దీని ద్వారా క్రూయిజ్ మిస్సైల్స్, డ్రోన్లు, ఇతర ముఖ్యమైన సైనిక సాంకేతికతను పొందింది.

2021లో ఈ మూడు దేశాలు "త్రీ బ్రదర్స్" సైనిక విన్యాసాన్ని ప్రారంభించాయి. సైనిక సమన్వయాన్ని మెరుగుపరచుకున్నాయి. ఈ కూటమి దేశాలు ఒకరి ప్రాదేశిక వివాదాలలో మరొకరికి మద్దతు ఇస్తాయి. అంటే.. కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ విధానానికి టర్కీ, అజర్‌బైజాన్ మద్దతు ఇస్తాయని దానర్థం.

టర్కీ ఐక్య రాజ్య సమితి వంటి వేదికలపై కాశ్మీర్ సమస్యను పదేపదే లేవనెత్తింది. ఇది భారతదేశాన్ని తీవ్రంగా కలవరపరిచింది. పహల్‌గాం ఉగ్రదాడి తర్వాత భారత్ – పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అజర్‌బైజాన్, టర్కీ రాజకీయంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చాయి. భారతదేశంపై దాడుల్లో టర్కీ అందజేసిన డ్రోన్లను పాకిస్తాన్ ఉపయోగించింది. ఇది ఈ కూటమి యొక్క సైనిక సహకార తీవ్రతను సూచిస్తుంది.

**ఈ కూటమి ఎందుకు ఆందోళన కలిగిస్తుంది?**

ఒబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు చెందిన కబీర్ తనేజా మాట్లాడుతూ "ఈ కూటమి చాలా కాలంగా ఉంది. ఇది భారతదేశానికి భౌగోళిక రాజకీయ సమస్యగా మారింది. కానీ అంతర్జాతీయ స్థాయిలో ఇది భారతదేశానికి పెద్ద సమస్య అని నేను అనుకోను" అని అన్నారు. అయితే టర్కీ, అజర్‌బైజాన్ రెండూ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు పెట్టడం లేదని ఆయన సూచించారు. అయినప్పటికీ భారతదేశం ఈ కూటమికి రాజకీయంగా ప్రతిస్పందించాల్సిన అవసరం ఉందని తనేజా వాదించారు.

**భారత్‌ప్రతిస్పందన:** ఇరాన్, ఆర్మేనియాతో సంబంధాలు

మిగతా 2లో



# అండర్ కవర్ ఏజెంట్లకు ఆమె ఐఎస్ఐ ఎర

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ అరెస్టయిన హర్యానా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి. భారత్‌లో అండర్‌కవర్ ఏజెంట్లను గుర్తించేందుకు పాకిస్థాన్ గూఢచర్య సంస్థ 'ఐఎస్ఐ' ఆమెను వినియోగించుకున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఐఎస్ఐ హ్యాండ్లర్లతో ఆమె తో కోడ్ భాషలో మాట్లాడినట్టు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలీ హసన్ అనే ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి మల్హోత్రా వా ట్సాప్‌లో చాటింగ్ చేసినట్టు దర్యాప్తులో గుర్తించారు. భారత అండర్‌కవర్ ఆపరేషన్స్ గురించి వీరిద్దరూ కోడ్ భాషలో మాట్లాడుకున్నారట. ఒక మెసేజ్‌లో అటారీ సరిహద్దు వద్ద ఎవరైనా అండర్ కవర్ ఏజెంట్లను గుర్తించావా? అని హసన్ ఆమెను అడిగినట్టు దర్యాప్తు అధికారులు నిర్ధారించినట్టు సమాచారం. వీరి చాటింగ్‌లో 'ప్రోటోకాల్ , అండర్‌కవర్ ' అనే పదాలను బట్టి , భారత నిఘా సమాచారాన్ని దొంగిలించేందుకు జ్యోతిని పాక్ ఐఎస్ఐ వినియోగించుకున్నట్టు అర్థమవుతోంది.

**జ్యోతిహసన్ మధ్య సంభాషణ జరిగిందిలా...**

హసన్ : నువ్వు అటారీ వద్ద ఉన్నప్పుడు ఎవరికైనా ప్రత్యేక ప్రోటోకాల్ దక్కిందా?

జ్యోతి : లేదు.. ఎవరికీ అలాంటి ప్రోటోకాల్ కనిపించలేదు.

హసన్ : ఎవరు ప్రోటోకాల్ పొందుతున్నారో గమనించు అండర్‌కవర్ ఏజెంట్లను గుర్తించేందుకు అదే సరైన మార్గం.

జ్యోతి : వారంత తెలివితక్కువ వాళ్లేం కాదు.

కోడ్ భాషలో ఉన్న సందేశాన్ని ఎన్‌క్రిప్ట్ చేసిన తరువాత వీరి మధ్య సంభాషణను దర్యాప్తు అధికారులు

మిగతా 2లో

# అంబర్‌లో అద్భుతం... 9.9 కోట్ల ఏళ్ల నాటి డైనోసార్ తోక ప్రత్యక్షం!

- మయన్మార్‌లో 99 మిలియన్ సంవత్సరాల నాటి డైనోసార్ తోక లభ్యం
- చెట్టు బంక (అంబర్)లో ఈకలతో సహా అద్భుతంగా భద్రపడిన అవశేషం
- ఇది డైనోసార్‌దే, ప్రాచీన పక్షిది కాదని శాస్త్రవేత్తల నిర్ధారణ
- ఎముకలు, ఈకలు, మృదు కణజాలం స్పష్టంగా గుర్తింపు త్రీడీలో డైనోసార్ తోక దొరకడం ప్రపంచంలో ఇదే మొదటిసారి



మయన్మార్‌లో ఓ అపూర్వ ఘటన ఆవిష్కృతమైంది. దాదాపు 9.9 కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన ఒక చిన్న డైనోసార్ తోక, ఈకలతో సహా చెట్టు బంకలో (అంబర్) భద్రపడి దొరికింది. చైనాకు చెందిన పరిశోధకురాలు లిడా జింగ్ ఈ అపురూప అవశేషాన్ని గుర్తించారు. ఇందులో ఎముకలు, మృదు కణజాలం, మరియు ఈకలు అత్యంత స్పష్టంగా కనిపిస్తున్నాయి, శాస్త్ర ప్రపంచంలో ఇది ఒక కీలక ఆవిష్కరణగా పరిగణించబడుతోంది. ఈ అవశేషం ఈకలున్న డైనోసార్‌దేనని, ప్రాచీన పక్షిది కాదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. తోకలోని వెన్నుపూసల అమరిక దీనికి ప్రధాన నిదర్శనం. ఆధునిక పక్షులలో వలె కాకుండా, దీని వెన్నుపూసలు కలిసిపోయి ఒక కడ్డీలా (పైగోస్టైల్) లేవని, విడిగా ఉన్నాయని పరిశోధకులు తెలిపారు. జిగురులో చిక్కుకున్నప్పుడు ఆ డైనోసార్ ప్రాణాలతోనే ఉండే అవకాశం ఉందని, దాని శరీరంలోని ద్రవాల ఆనవాళ్లు సూచిస్తున్నాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. తోకకు ఇరువైపులా సన్నని, సున్నితమైన

మిగతా 2లో



# సచివాలయంలో అక్రమ పోస్టులు

- లేని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేర్లతోఅందినకాడికి దోచుకుంటున్న కొన్ని శాఖల అధికారులు
- మరి కొన్ని శాఖల్లోఅర్హత లేని వారికి పోస్టింగ్‌లు విచారణ
- జరపాలని సిఎస్‌కు ఫిర్యాదు చేసినసచివాలయ ఉద్యోగులు

2లో

# రాష్ట్రంలో త్వరలో స్కిల్ సర్వే



**రామగిరి:** వృత్తి నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖమాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం రామగుండం3 అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలోని ఎంవిటిసిలో సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్‌సెంటర్(నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విశిష్ట

మిగతా 2లో

# రాజ్‌భవన్‌కు మార్ఫింగ్ మరక

2లో






# కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతియాలనే కుట్రతోనే నోటీసులు:ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్:** రాజకీయ కక్షతో కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీయడానికే కాళేశ్వరం కమిషన్ పేరుతో నోటీసులు ఇచ్చారని ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి నదిలో తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోతున్నామని ఎంత బాధ పడ్డామో అందరికీ తెలుసు అని, తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ పార్టీ వాళ్లకు మొదటి నుంచి కడుపు మంటగా ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ బాగుపడటం, పేదలు బాగుపడటం కాంగ్రెస్

మిగతా 2లో

# భారత్‌కు ముప్పుగా మారిన త్రీ బ్రదర్స్!

ఈ కూటమి విసిరే సవాలును ఎదుర్కోవడానికి భారతదేశం ఇరాన్, ఆర్మేనియాతో సన్నిహితంగా వ్యవహరిస్తోంది. ఆర్మేనియా, అజర్‌బైజాన్‌తో దశాబ్దాలుగా సరిహద్దు వివాదాలు కలిగి ఉంది. ఇరాన్ కూడా అజర్‌బైజాన్‌తో ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. ఇరాన్‌లో నివసిస్తున్న లక్షలాది అజారీలు అజర్‌బైజాన్‌తో సాంస్కృతిక సంబంధాలను కలిగి ఉన్నారు. ఆ దేశం ఈ సంబంధాలను ఉపయోగించి విభజన ఉద్యమాలను ప్రోత్సహించవచ్చని ఇరాన్ భయపడుతోంది. భారతదేశం ఆర్మేనియాకు వెపన్ లొకేటింగ్ రాడార్లు, ఆర్టిలరీ సిస్టమ్స్, రాకెట్ లాంచర్లను విక్రయించింది. దీని ద్వారా ఆర్మేనియా సైనిక సామర్థ్యాన్ని బలోపేతం చేసింది. గత సంవత్సరం ఆస్ట్రా మిస్సైల్స్ కొనుగోలు ఆర్మేనియా 30 ఫైటర్ జెట్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి చర్చలు జరిగాయి. ఈ చర్యలు అజర్‌బైజాన్‌ను కలవరపరిచాయి. అదేవిధంగా భారతదేశం టర్కీతో ప్రాదేశిక వివాదంలో ఉన్న సైప్రస్‌తో సంబంధాలను బలోపేతం చేసింది. భారతదేశం సైప్రస్‌కు రాజకీయ మద్దతు ఇచ్చింది. సైప్రస్ భారతదేశ రాజకీయ ప్రాధాన్యతలకు మద్దతు ఇచ్చింది. ఈ విధానం టర్కీని అసహనానికి గురిచేసింది.

**ఇటీవలి ఉద్రిక్తతలు – భారత్ చర్యలు**

టర్కీ, అజర్‌బైజాన్ రెండూ పాకిస్తాన్‌కు రాజకీయ మద్దతు ఇవ్వడంతో భారతదేశం ఈ రెండు దేశాలతో సంబంధాలు మరింత దిగజారే అవకాశం ఉంది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంఒక టర్కీ విశ్వవిద్యాలయంతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అలాగే.. భారతీయ పర్యాటకులు టర్కీ, అజర్‌బైజాన్‌లను బహిష్కరించాలని సామాజిక మాధ్యమాల్లో పిలుపునివ్వడమే కాదు, ఆ దేశాలకు వెళ్లేందుకు చేసుకున్న టూర్ ప్యాకేజీలను రద్దు చేసుకున్నాయి. త్రీ బ్రదర్స్ అలయన్స్ సవాలును ఎదుర్కోవడానికి భారతదేశం గ్రీస్, సైప్రస్, ఆర్మేనియా, ఇరాన్ వంటి దేశాలతో సన్నిహితంగా వ్యవహరిస్తూ.. సహకారాన్ని కొనసాగించే అవకాశం ఉంది.

టర్కీ, అజర్‌బైజాన్‌తో భారతదేశ సంబంధాలు ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్నాయి కానీ పూర్తిగా శత్రుత్వంగా మారలేదు. కాలం గడిచేకొద్దీ మరింత దిగజారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కూటమి భారతదేశానికి సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రభావాన్ని తగ్గించడానికి భారతదేశం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.

# సచివాలయంలో అక్రమ పోస్టులు

**హైదరాబాద్ :** సచివాలయంలో అక్రమ పో స్టింగ్‌లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కు ఫిర్యాదులు అందినట్టుగా తెలిసింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా చూపించడంతో పాటు పేపర్‌పై సచివాలయంలో పనిచేయని ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పేర్లను చూపించి ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కొన్ని శాఖ ల అధికారులు దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ అంశంపై కొందరు సిఎస్‌కు ఫిర్యాదు చేయడంతో ప్రస్తుతం ఇది హాట్‌టాఫిక్‌గా మారింది. సచివాలయంలో పనిచేసే కొన్ని శాఖల ఉన్నతాధికారులే ఈ దోపిడీ కారణమని ఉద్యోగులు ఆరోపిస్తుండడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే సచివాలయంలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉ ద్యోగులు ఎంతమంది, వారికి ఎంత జీతాలు చెల్లిస్తున్నారు, ఎవరు ఏయే సెక్షన్‌లో పనిచేస్తున్నారన్న వివరాలపై ప్రభు త్వం దృష్టి సారించినట్టుగా తెలిసింది. దీంతోపాటు కొన్ని శా ఖల్లో ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న ఉద్యోగులపై పలు ఆ రోపణలు వస్తుండడంపై కూడా ప్రభుత్వం నివేదిక ఇవ్వాల ని ఆదేశించినట్టుగా సమాచారం.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కొంతమంది ఎపికి కేటాయించడంతో పాటు కొన్ని పోస్టులు ఎపికి తరలిపోయాయి. ఈ నేపథ్యంలోనే ప లు శాఖల్లో సెక్రటరీలు కొన్ని అక్రమ పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అసలు శాఖకు సంబంధం లేని బయటి వ్యక్తులను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపించడంతో పాటు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సచివాలయంలో పనిచేయకున్నా గడిచిన కొన్నేళ్లుగా ఆర్థికశాఖను తప్పుదోవ పట్టిస్తూ కొందరు అధికారులు అందినకాడికి దోచుకుంటున్నట్టుగా తెలిసింది.

అయితే ఆర్థికశాఖలోని పనిచేసే కొందరు అధికారులు కూడా ఈ కుంభకోణంలో పాలుపంచుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సచివాలయంలో సుమారు 60 శాఖలు ఉండగా అందులోని కొన్ని శాఖల్లో అవినీతి అధికమయ్యిందన్నవిమర్శలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే కొన్ని శాఖల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పేపర్‌లపై చూపిస్తారని, ఫీల్డ్‌లో వారు లేకున్నా, అక్కడ పనిచేయకున్నా వారికి జీతాలు చెల్లిస్తున్నారని వెంటనే వాటిపై విచారణ జరపాలని పలు శాఖల ఉద్యోగులు డిమాండ్ చేస్తుండడం విశేషం. ఆర్థికశాఖలోని (ఐటీ శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లో) కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన డైరెక్టర్ ఐటి, పివి రమణారావు, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ ఎన్. కృష్ణారావులను 2023, డిసెంబర్ 18వ తేదీన ఈ శాఖలో నియమిస్తున్నట్టు అప్పటి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అంతర్గత ఉత్తర్వులు ఓఓఆర్టి1467ను జారీ చేశారు. ఆ ఉత్తర్వుల్లో పివి రమణారావుకు 2024 జనవరి నుంచి 2025 డిసెంబర్ వరకు (రెండేళ్ల కాలానికి) ముందుగానే అడ్వాన్సు కింద నెలకు రూ. 2,50,000ల చొప్పున రూ. 60 లక్షలను, ఎన్. కృష్ణారావుకు అదే రెండేళ్ల కాలానికి నెలకు రూ. 1,20,000ల చొప్పున మొత్తం రూ. 28,80,000 చెల్లించడానికి అనుమతి ఇచ్చారు. దీంతో పాటు ఇద్దరికీ కలిపి 20 శాతం సిజీజీ అడ్మినిస్ట్రేటివ్ చార్జీల కింద రూ. 17,78,000లు, 18 శాతం జీఎస్టీ కింద రూ. 19,18,008లను కూడా చెల్లించాలని కూడా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. దీంతోపాటు మరో మూడేళ్ల పాటు ఈ పదవిలో వారిద్దరూ కొనసాగేలా ఆర్థికశాఖ అనుమతులు ఇవ్వడంపై ఆ శాఖ ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతోపాటు అసలు ఆర్థిక శాఖలో లేని పోస్టులను సృష్టించి వారికి జీతాలు, అలవెన్సులు ఎందుకు ఇస్తున్నారన్న దానిపై ఆ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆర్థికశాఖ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

**షెడ్యూల్ కులాల సంక్షేమం శాఖలో...**

ఇక, షెడ్యూల్ కులాల సంక్షేమం శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా ఇరవై ఏళ్ల క్రితం ఓ ఉద్యోగి చేరారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత గత ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఆయన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సెక్రటరీ పిఏగా, పిఎస్ గా వ్యవహరిస్తున్నారు. ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ప్రభుత్వానికి సంబంధించిన ఫైల్స్‌ను తన దగ్గర పెట్టుకోవడం, ఆ ఫైల్స్ కు సంబంధించి తానే బాధ్యుడిగా ఉండటంపై సచివాలయంలో పనిచేసే అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సెక్రటరీగా బాధ్యతలు ఎలా నిర్వహిస్తారని సచివాలయం ఉద్యోగులు, ఆ శాఖ అధికారులు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ శాఖలో ఏ సెక్రటరీ వచ్చినా ఆయనపై ఆధారపడాల్సిందేనని, ఆయన మిగతా అధికారులను బెదిరిస్తూ తమ దారికి తీసుకొచ్చుకుంటారని ఆ శాఖ ఉద్యోగులు ఆరోపించడం విశేషం. షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖలో డిప్యూటీ సెక్రటరీకి దక్కని గౌరవం కూడా ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఇవ్వాల్సి వస్తుందని, ప్రస్తుత ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కూడా ఆయన పైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని ఆ శాఖ ఉద్యోగులు పేర్కొంటుండడం విశేషం. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతులు, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖల్లో సైతం ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గెజిటెడ్ అధికారిలా ప్రిన్సిపల్ సెక్రటరీ పనిచేస్తున్నారని బయటకు చూపించే ప్రయత్నాలు చేయడం ఎందుకోసమని ఆ శాఖ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఈ శాఖల్లో గడిచిన పదేళ్లుగా జరిగిన ఫైల్ మూవ్‌మెంట్‌పై సమగ్ర విచారణ జరిపించాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా సెక్రటేరియట్ లోని పలు శాఖల్లో అక్రమ పోస్టింగ్‌లు, లేని ఔట్‌సోర్సింగ్ పేరుతో జీతాలు తీసుకోవడం పరిపాటిగా మారిందని సచివాలయ ఉద్యోగులు బాహాటంగా పేర్కొంటుండడం విశేషం.

# రాజ్‌భవన్‌కు మార్ఫింగ్ మరక

**మహిళా ఉద్యోగి ఫొటోలుమార్ఫింగ్ చేసిన ఉద్యోగి**

**మహిళ ఫిర్యాదుతో అరెస్టు**

**బెయిల్‌పై వచ్చి హార్డ్ డిస్క్అపహరణ సస్పెండ్**

**అయినా రాజ్‌భవన్‌లోకి ప్రవేశించిన నిందితుడు**

రాజ్‌భవన్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేయ దం సంచలనం సృష్టించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పంజాగుట్ట పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం%ొ%రాజ్‌భవన్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి ఫొటోలను గ తంలో రాజ్‌భవన్‌లో ఉద్యోగం చేసిన శ్రీనివాస్ అనే ఉద్యోగి మార్ఫింగ్ చేశాడు. వా టిని బాధితురాలికి చూపించి నీ ఫొటోలు ఎవరో మార్ఫింగ్ చేసి తనకు పంపించారని చూపించాడు. కొన్ని ఫో టోలు తన కంప్యూటర్‌కు కూడా పంపించాడని చెప్పాడు, వాటిని చూసి షాక్ అయిన బాధితురాలు ఈ నెల 10వ తేదీన పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ చేసినట్లు గుర్తించి 12వ తేదీన అరెస్టు చేశారు. రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. మార్ఫింగ్ ఫోటోలు చేసింది ఐటి ఉద్యోగి శ్రీనివాస్‌గా తేలడంతో రాజ్‌భవన్ అధికారులు సస్పెండ్ చేశారు.

కాగా శ్రీనివాస్ సస్పెన్షన్‌లో ఉండగానే సెక్యూరిటీ సిబ్బందికి తన వస్తువులు లోపల ఉన్నాయని చెప్పి రాజ్‌భవన్‌లోకి వెళ్లి, తన కంప్యూటర్‌లోని హార్డ్ డిస్క్‌ను తీసుకుని వెళ్లాడు. తర్వాత సిసి టివిల ఫుటేజ్‌ను పరిశీలించిన రాజ్‌భవన్ ఉద్యోగులు శ్రీనివాస్ మార్ఫింగ్‌కు సంబంధించిన ఫొటోలు ఉండడంతో వాటిని తీసుకుని వెళ్లినట్లు తెలిసింది. వెంటనే రాజ్‌భవన్ ఐటి మేనేజర్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 15వ తేదీన చోరీ కేసులో అరెస్టు చేశారు. నిందితుడి వ ద్ద నుంచి హార్డ్ డిస్క్‌ను పోలీసులు స్వా ధీనం చేసుకున్నారు.

రాజ్‌భవన్‌లో ఎలాం టి ఫైళ్లు మాయం కాలేదని పంజాగుట్ట ఎసిపి మోహన్ కుమార్ తెలిపారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ తన ఫొటోలను ఐటీ ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు ఫిర్యాదు చేసిందని తెలిపారు.

మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ ఈ నెల14వ తేదీన రాజ్ భవన్‌కు వచ్చాడని హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించాడని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు, ఫైల్స్ చోరీ జరగలేదని, రాజ్ భవన్‌లో బయట వ్యక్తులు ప్రవేశించలేదని స్పష్టం చేశారు.

# జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే



**కరీంనగర్:** వచ్చే నెల 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే పకడ్బందీగా నిర్వహిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలం, ఘనపూర్ గ్రామం, ఎలిగేడ్ మండలం, ముప్పిరితోట గ్రామాల్లో భూ భారతి చట్టం –2025పై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మంత్రులు డి.శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..–ప్రతి రెవె న్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ నియామకం, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఎ వరకు ఐదంచెల వ్యవస్థ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి అని అన్నారు. ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం అమలు చేస్తామని అన్నారు. భూసర్వేకు 6 వేల మంది ప్రైవేట్ సర్వేయర్లను నియమించి మూడు నెలల పాటు అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వీరి సంఖ్యను మొదటి విడతలో 1000కి పెంచుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు. ధరణిలో చిన్నచిన్న పొ ర పాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందని అన్నారు. ఎంతోమంది రైతులు న్యా య స్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సిసిఎల్ఐ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని వివరించారు.'

**10,956 గ్రామాల్లో రెవెన్యూ అధికారులు..** జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10,956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్ర భుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు, ఎంఎల్ఎలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పోరాటం ఫలించింది..

**హైదరాబాద్ :** మెట్రో చార్జీలను పెంచాలి.. నష్టాలను భర్తీ చేసుకోవాలి.. అని అనుకున్న ఎల్అండ్‌టీ వ్యూహం బెడిసికొట్టింది. ప్రయాణికులపై పడనున్న భారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఒత్తిడికి మెట్రో నిర్వహణ సంస్థ తలొగ్గింది. అనుకున్నట్లుగా పునరాలోచన చేస్తున్నట్లుగానే పెరిగిన ధరల్లో 10 శాతం రాయితీ ప్రకటించింది. రూ. 2 నుంచి రూ. 15 పెంచింది కానీ కొత్తగా సవరించిన ధరల్లో 10శాతం రాయితీ ఇస్తున్నట్లుగా ఈ మేరకు ఎల్ అండ్ టీ ఎండీ కేవీబీ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మే 24 నుంచి అమలులోకి తగ్గిన చార్జీలు అమలులోకి వచ్చేంత వరకు ప్రయాణికులపై పడే భారం ఎంతనేది అస్పష్టంగానే ఉంది.ఆధునిక రవాణా సదుపాయం పేరిట హైదరాబాద్ నగరవాసులపై మెట్రో నిర్వహణ సంస్థ చార్జీలను పెంచి భారం మోపింది. ఒకేసారి 20 శాతం ధరలను పెంచిన ఆ సంస్థ.. ప్రజల ఒత్తిడికి వెనకడుగు వేసినట్లుగా రాయితీలతో సద్దుమణిగేలా చర్యలు తీసుకుంది. ఈ నెల 17 నుంచి పెంచిన ధరలు అమలులోకి రావడంతో కనిష్ఠంగా రూ. 2, గరిష్ఠంగా రూ. 15 భారం పడింది. దీనిపై సామాన్య మెట్రో ప్రయాణికులతోపాటు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా పెంచిన చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున్న మెట్రో ముట్టడి, ఆందోళనలకు పిలుపునివ్వగా.. లోపభూయిష్టంగానే ఉన్న చార్జీల సవరణ ప్రతిపాదనలపై కాంగ్రెస్ సర్కారు కూడా వెనకడుగు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ మేరకు సవరించిన కొత్త చార్జీలపై 10శాతం రాయితీ ఇస్తున్నట్లుగా ప్రకటించి పొంగు మీద నీళ్లు చల్లే ప్రయత్నం అయితే చేసింది. దీనికి తగినట్లుగానే ఎల్అండ్‌టీ విడుదల చేసిన పత్రిక ప్రకటన కూడా సందేహాంతోనే ఉండటంతో అసలు పెంచింది ఎంత..? రాయితీ ఇచ్చింది ఎంత? రాయితీ పోనూ వాస్తవ ధర ఎంతనేది ఇప్పుడు కొత్త ధరలు అమలులోకి వచ్చేంత వరకు తెలిసేలా లేదు.

**10 శాతంలోనే గందరగోళం..**

కొత్తగా సవరించిన చార్జీలలో 10శాతం రాయితీ ఇస్తున్నట్లుగా ఎల్అండ్‌టీ చేయగా.. సవరించిన ధరల ప్రకారం.. మియాపూర్‌లో మెట్రో ఎక్కిన వ్యక్తి జేఎన్‌టీయూ వద్ద దిగితే రూ. 12 చార్జీ అవుతుంది. ఇందులో 10 శాతం రాయితీ అంటే రూ. 1.2 పోనూ మిగిలినది రూ. 10.80 అవుతుంది. అదే విధంగా ఎల్‌బీ నగర్‌లో ఎక్కిన వ్యక్తి ఖైరతాబాద్, లక్డీకాపూల్‌లో దిగితే రూ. 55 చెల్లిస్తున్నాడు. మే 24 తర్వాత ఇచ్చే 10శాతం రాయితీ తర్వాత ప్రస్తుత టికెట్ ధర రూ. 49.5 మారుతుందా? లేక గరిష్టంగా పెంచిన రూ. 15లో 10శాతం రాయితీ ఇస్తారనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

**దిగొచ్చిన కాంగ్రెస్ సర్కార్..**

నిజానికి ధరలు పెంచాలనే ప్రతిపాదనను 2023లోనే చేశామంటూ చెప్పుకొచ్చిన ఎల్ అండ్ టీ.. ఆ సమయంలోనే మెట్రో చార్జీలను పెంచేందుకు బీఆర్ఎస్ ఆమోదించలేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే ఈ నిర్ణయం అమలులోకి తీసుకొచ్చింది. అయితే ధరల పెంపుపై ఎలాంటి కసరత్తు చేయకుండా%ొ% కేవలం జనాలపై భారం మోపేలా ధరలు నిర్ణయించడంతో.. బీఆర్ఎస్ ఒత్తిడి పెంచింది. దీనిపై తీవ్రంగానే స్పందించిన నగర ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేసింది. దీంతో దిగొచ్చిన సర్కారు.. ప్రజా వ్యతిరేకత పెరగక ముందే దిద్దుబాటు చర్యలకు దిగింది.

# అండర్ కవర్ ఏజెంట్లకు ఆమె ఐఎస్ఐ ఎర

తెలుసుకున్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. జ్యోతి ఉద్దేశపూర్వకంగానే భారత నిఘా సమాచారాన్ని పాక్ ఐఎస్ఐకి ఇవ్వాలనుకుంటోందా ? లేకపోతే ఆమెను ఎవరైనా మభ్యపెట్టి గూఢచర్యం కోసం వినియోగించుకుంటున్నారా ?అనే దానిపై దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. 2023లో వైశాఖి ఫెస్టివల్ కోసం జ్యోతి తొలిసారి పాకిస్థాన్‌కు వెళ్లింది. అక్కడే ఆమెకు పాక్ హైకమిషన్ అధికారి డానిష్‌తో పరిచయం ఏర్పడింది. అతడితో తనకు ఎలాంటి సంబంధం లేదని తొలుత జ్యోతి బుకాయించినట్టు తెలుస్తోంది. ఆ తర్వాత పొంతన లేని సమాధానాలు ఇస్తున్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆమెను ఎన్ఐఏ , ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ ) అధికారులు ప్రశ్నిస్తున్నారు.

# రాష్ట్రంలో త్వరలో స్కిల్ సర్వే

అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్రసుధాకర్‌రావు అధ్యక్షత వహించి సింగరేణి సంస్థ ద్వారా పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ విభాగాల్లో ఉచితంగా ఇస్తున్న శిక్షణ గురించి తెలియజేశారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీయువకుల్లో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాల్లో ఇలాంటి శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు. ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.

శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని, త్వరలో రాష్ట్రంలో స్కిల్ సర్వే నిర్వహించి నిరుద్యోగులకు వివిధ విభాగాల్లో ఉన్నటువంటి నైపుణ్యత ఆధారంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఒక కళాశాలగా అభివృద్ధి చేసి ఇక్కడి నుండే నియామకాలు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, హెచ్‌ఆర్‌డి విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, రామగుండం1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌ఉమార్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్, ప్రాతినిధ్య సంఘం నాయకులు కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు, ఆర్‌డిఓ సురేష్, ఎస్‌ఓటు జీఎం బివి సత్యనారాయణ, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌లో అద్భుతం... 9.9 కోట్ల ఏళ్ల నాటి డైనోసార్ తోక ప్రత్యక్షం!


ఈకలున్నాయి. భద్రపడిన ఈకల ద్వారా, తొలిదశ ఈకల నిర్మాణంపై శాస్త్రవేత్తలకు స్పష్టమైన అవగాహన లభించింది. వీటికి ఆధునిక పక్షుల ఈకలకు ఉండే దృఢమైన మధ్య కాడ (రాచిస్) లేదు. బదులుగా, కొమ్మల్లాంటి సున్నితమైన భాగాలు విస్తరించి ఉన్నాయి. పరీక్షల్లో ఇనుము యొక్క ఆనవాళ్లు కూడా కనిపించాయి, ఇది ఒకప్పుడు ఆ తోకలో రక్తం ప్రవహించి ఉండవచ్చని బలమైన సూచన. "ఎముకలు, మాంసం, చర్మం, ఈకలతో కూడిన డైనోసార్ తోక ఇంత వివరంగా, త్రిమితీయంగా దొరకడం అద్భుతం," అని ఈ అధ్యయనంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

ఓ డైనోసార్ అవశేషం ఇలా త్రిమితీయంగా అంబర్‌లో భద్రపడి దొరకడం ప్రపంచంలో ఇదే మొదటిసారి. గతంలో లభించిన ఈకలున్న డైనోసార్ శిలాజాలు ఎక్కువగా రాళ్ల మధ్య నలిగిపోయి, చదునుగా ఉండేవి. "ఈ నమూనా, మెసోజోయిక్ కాలం నాటి డైనోసార్ ఈకల త్రిమితీయ అమరికను మొదటిసారిగా మనకు చూపిస్తోంది," అని నిపుణులు తెలిపారు. డైనోసార్లలో ఈకల పరిణామ క్రమంపై అధ్యయనం చేయడానికి, ఎన్నో ఏళ్లుగా ఉన్న సిద్ధాంతాలను ధృవీకరించుకోవడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. ఈ అపురూప శిలాజం ఉత్తర మయన్మార్‌లోని కచిన్ రాష్ట్రం నుంచి లభించింది. ఈ ప్రాంతం అంబర్ నిక్షేపాలకు ప్రసిద్ధి. అయితే, శాస్త్రీయంగా ఎంతో ముఖ్యమైన ఇలాంటి నమూనాలు ఆభరణాల మార్కెట్‌కు తరలిపోతున్నాయని, దీనివల్ల అమూల్యమైన శాస్త్రీయ సమాచారం నష్టపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆవిష్కరణ డైనోసార్ల జీవన విధానం, వాటి పరిణామ క్రమంపై మరిన్ని రహస్యాలను వెలుగులోకి తెస్తుందని ఆశిస్తున్నారు.

# కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతియాలనే కుట్రతోనే నోటీసులు : ఎంఎల్‌సి కవిత

పార్టీకి ఎప్పుడూ ఇష్టం ఉండదని, ప్రజలు ఎప్పటికీ పేదరికంలో ఉంటేనే తమకు పదవులు వస్తాయని భావించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. తెలంగాణలో బీడు భూములన్నింటికీ నీళ్లు వచ్చేలా కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదటి నుంచి కుట్రలు పన్నుతూ అనేక కేసులు వేసిన విషయం కూడా ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అదే కుట్రలో భాగంగా అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీకి పగుళ్లు రావడం.. ఆ వెనువెంటనే కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎన్‌డిఎస్‌ఎ అధికారులు పదవల్లో వచ్చి ఫొటోలు తీసి ప్రచారం చేసిన విషయం కూడా అందిరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలందరినీ కన్ఫ్యూజన్‌కు గురి చేశారని, ఈ కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడానికి తన జీవితాన్ని పణంగా పెట్టిన కెసిఆర్‌పై కాంగ్రెస్ చేస్తోన్న కుట్రల్లో భాగంగానే ఆయనకు నోటీసులు ఇచ్చారని అన్నారు.తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా భావించి ఆమరణ నిరాహార దీక్ష చేసిన నాయకుడు కెసిఆర్ అని ఆమె గుర్తు చేశారు.

కెసిఆర్ ప్రతిష్టను, ఆయన పేరును దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి కమిషన్లు ఏర్పాటు చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టు అన్న విషయం గుర్తించాలని తెలిపారు. రాజకీయ కుట్రతో, కక్షతో వేసిన ఇలాంటి కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్నే గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలోనే నిజాలన్ని బయటకు వస్తాయని.. పాలు ఏవో.. నీళ్లు ఏవో ప్రజలకు స్పష్టత వస్తుందని తెలిపారు.



## కొల్లాపూర్ లో "మ్యాన్ ఆఫ్ మాసెస్"

## జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలు



**కొల్లాపూర్, మే 20(ఈ రోజు తెలంగాణ ప్రతినిధి)**కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో నందమూరి ఫ్యాన్స్ అధ్యర్యం లో జూనియర్ ఎన్టీఆర్ 42 వ జన్మదిన వేడుకలను జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మంగళవారం రోజు ఘనం గా నిర్వహించుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘము నాగర్ కర్నూల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ అధ్యర్యం లో కొల్లాపూర్ లోని విశ్వశాంతి వృధాశ్రమం లోని వృద్దులకు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పండ్లు, బ్రేడ్స్ మిఠాయి లను మంగళ వారము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ తమ ఆరాధ్య దైవం జూనియర్ ఎన్టీఆర్ ముందు భవిష్యత్ లో మరెన్నో జన ప్రయోగాత్మక సినిమాలు తీసి బారి విజయాలు అందుకోవాలని, అభిమానుల ఆత్మీయ అనురాగాల తో ఆయురారోగ్యాలతో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ జిల్లా జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘ వైస్ ప్రెసెండెంట్ మల్లీ కార్జున్, కురుమయ్య , కార్తిక్, శివ, బాలయ్య బాబు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గున్ రెడ్డి బ్రమ్మ నంద రెడ్డి, గోవింద్ గౌడ్, లెజెండ్ భాస్కర్, వినోద్ రెడ్డి, విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమ నిర్వాహకులు బాపన పల్లి కృష్ణ మోహన్, చిట్టిబాబు మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ లో రాత్రులందు

## వెలగని విద్యుత్ వీధి దీపాలు..



**కొల్లాపూర్, మే 20.( ఈ రోజు తెలంగాణ ప్రతినిధి: యస్.పి.మల్లిఖార్జున సాగర్ )**
కొల్లాపూర్ మున్సిపాలిటీ (అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం) లోని 16వ వార్డు లో రాత్రులందు రహదారుల పక్కన ఉన్న విద్యుత్ వీధి దీపాలు వెలగ క రహదారి చీకటి మయం గా తయారైందని వార్డు ప్రజలు తెలియజేశారు.

కొల్లాపూర్ పట్టణం లోని 16వ వార్డు లోని ఆర్టీసీ బస్టాండ్ నుండి ఈ మార్గము గుండా హైదరాబాద్, యాదగిరిగుట్ట, జగద్గిరిగుట్ట, నాగర్ కర్నూల్, వనపర్తి తదితర పట్టణాలకు ఆర్టీసీ బస్సులతో పాటు వేలాదిగా ప్రైవేట్ వాహనాలు వచ్చి పోతుంటాయి.

ఎప్పుడూ రద్దీ గా ఉండే ఈ రహదారి లోని విద్యుత్ వీధి దీపాలు వెలగడం లేదని దీనితో వీధి అంతా చిమ్మ చీకటిగా మయం గా తయారైందని దీనితో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని పాదాచారులు,కాలని వాసులు ఈ రహదారి గుండా వెళ్లే వాహనదారులు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ మునిసిపాలిటీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు 16వ వార్డులో వెలగని విద్యుత్ వీధి దీపాల దుస్థితిని గుర్తించి ఈ వీధి లోని విద్యుత్ వీధి దీపాలను పునరుద్ధరించాలని తాము పడుతున్న ఇక్కట్లను బాధలను తొలగించాలని 16వ వార్డు వాసులు కొల్లాపూర్ పట్టణం మున్సిపాలిటీ అధికారులకు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట



**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 20** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ వడ్డెర సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ట మరియు రేణుక ఎల్లమ్మ జమదగ్ని వివాహ మహెూత్సవానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రస్తాదములను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డినగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, కుంచల రమేష్, ఆలయ కమిటీ ఛైర్మెన్ యాదయ్య, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వైస్ ఛైర్మెన్ నర్సింహా, మల్లేష్, బిక్షపతి, నాగరాజు, పర్శురామ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు

## భోదన నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం



**ఈరోజు తెలంగాణ.20 మే** మండల కేంద్రంలోనిఆదర్శ పాఠశాలలో, మండలంలోని ప్రాధమిక, మరియు ప్రాధమికొన్నత పాఠశాలలో పనిచేస్తూన్నటువంటి ఉపాధ్యాయులకు విషయపరిజ్ఞానం, భోదనపద్ధతులు, అభ్యాసన సామార్థ్యలపై5రోజుల శిక్షణా తరగతులు ది. 20-5-2025 ప్రారంభమై 24-5-2025వరకు కొనసాగుతాయని, ఈ శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులకు, జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన విషయ నిపుణులు,మండలంలోని ఉపాధ్యాయులకు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానములపై శిక్షణను ఇస్తారని, ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తొడ్పాడే విధంగా ప్రభుత్వపాఠశాలలలో నాణ్యమైన విద్యా భోదించటాని ఈ శిక్షణా కార్యక్రమం అనుకూలంగా ఉంటుందని మంగళవారం మొదటి రోజుశిక్షణ కార్యక్రమంలో మండలం విద్యా శాఖ అధికారి బి. రామ్మోహన్ రావు తెలిపారు, ఈకార్యక్రమంలో యం.ఆర్.పిలు, సి.ఆర్.పి,లు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి 26 కార్మిక చట్టాల పునరుద్ధరణకై

### ఏఐటియుసి పోరాటం

### జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు



**శంషాబాద్. ఈరోజు తెలంగాణ. మే 20** . నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు ఏఐపియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు
మే 20న నిర్వహించాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా పడిన నేపథ్యంలో ఈరోజు శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు నర్రగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు పహాల్గాం ఉగ్రవాదుల దాడి ఘటన నేపథ్యంలో పాకిస్తాన్ తో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా జాతీయ సమ్మెను జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని పర్వతాలు తెలిపారుఈరోజు నుండి జూలై 9 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ నరేంద్ర మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు 26 కార్మిక చట్టాల పునరుద్ధరణకై కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారుభవన నిర్మాణ కార్మిక లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని పదేపదే అధికారులకు చెప్పిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు గోరంగా విఫలం అవుతున్నారని ఆయన విమర్శించారుమున్సిపల్ కార్మికుల సమస్యలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఇతర అసంఘటిత రంగ సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నరసింహారెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి గ్రామపంచాయతీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సభ్యుడు నర్రగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బాబురావు మహాదేవ్ నరేష్ శ్రీను రమేష్ భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలి.జేఏసీ

**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 20** బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంజయ్య భవన్ కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నానాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. తుడుం అనిల్ కుమార్ అధ్యక్షులు.బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంజయ్య భవన్ కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నానాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. తుడుం అనిల్ కుమార్ అధ్యక్షులు.20 మే2025 నాడు బహుజన ,వామ పక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 4 లేబర్ కార్డులను రద్దు చేయాలి మరియు అసంఘటిత, సంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మరియు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతు భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని,పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత, కనీస కార్మిక చట్టాలు అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పునను సరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ,పి,ఎఫ్,పెన్షన్,




15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని రంగాలలో ని పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐసిటియు రాష్ట్ర నాయకులు కర్ర దానయ్య ,జి.శివాని, ఎం రాజు, నరసింహ,యాదగిరి ,బి.ఎల్.టి.యురాష్ట్ర నాయకులు ,కె.హెచ్.పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్,బిఎఫ్ టియు నాయకులు ప్రసాద్,టియుసిఐ రాష్ట్రనాయకులు,ఎఐఎఫ్ టియు ,రాష్ట్ర,నాయకులు,మల్లేష్ ,రాష్ట్ర,నాయకులు,యకయ్య,టీ.ఎఫ్ .టీ.యూ,రాష్ట్రఉపాధ్యక్షులు పి.యాదగిరి,టీ,యస్,కే,పి,యస్, రాష్ట్ర అధ్యక్షులు, మైలరం,జంగయ్య, రాష్ట్ర నాయకులు, గ్యార సాలయ్య,యస్, ప్రభాకర్,కే,హెచ్,పి,యస్,రాష్ట్ర,నాయకులు,యం,వెంకటయ్య,టీ.వి.వి.యు,తెలంగాణ వ్యవసాయ వృతి దారుల సంఘం,రాష్ట్ర అధ్యక్షులు,డోలక్ యాదగిరి, పి.వి.కే.వి.రాష్ట్ర నాయకులు, శేక్ శావాలి, ఐ.ఎఫ్.టీ.యూ, జాతీయ నాయకులు, సునీత,ప్రగతీ శీల మహిళల సంఘం,రాష్ట్ర నాయకురాలు,మేకల రాజేందర్,గంగా శంకర్,బహుజన మున్సిపల్ యూనియన్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, యస్, డి,సైయ్యద్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్నిప్రైవేట్పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## కూకట్పల్లి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించాలి. బండి రమేష్

**కూకట్పల్లి. ఈరోజు తెలంగాణ. మే 20**కూకట్పల్లి నియోజకవర్గ సమస్యలపై కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ గారి తో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని నాలాల విస్తరణ పూడిక తీత పనులు వెంటనే చేపట్టి వరద ముంపు ప్రాంతాలను నుండి ప్రజలను రక్షించాలని జెడ్సీని కోరారు. గత సంవత్సరం కూడా అధిక వర్షాలు వరదలు మూలంగా నాలాల విస్తరణ చేపట్టని కారణంగా అల్లాపూర్ బాలానగర్ పరిసర ప్రాంతాలన్నీ వరద పోటెత్తి ప్రజలు చాలా ఇబ్బందులు గురయ్యారని జెడ్ సి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం అలా కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు అదేవిధంగా నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో కూకట్పల్లి ఒకటనీ దీన్ని దృష్టిలో ఉంచుకుని



రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టి ట్రాఫిక్ రద్దీనీ క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు ఆయా పనుల అభివృద్ధికి నిధుల కేటాయింపు విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో చర్చి సానుకూలంగా స్పందించినట్లు రమేష్ గారు పేర్కొన్నారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య గారు కూడా ఉన్నారు.

## నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలి.జేఏసీ

**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 20**బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంజయ్య భవన్ కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నా
నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి,
అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు,
సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
తుడుం అనిల్ కుమార్ అధ్యక్షులు.
20 మే2025 నాడు బహుజన ,వామ పక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 4 లేబర్ కార్డులను రద్దు చేయాలి మరియు అసంఘటిత, సంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మరియు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా ఎ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతు భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని,పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనాలు మరియు ఉద్యోగ




భద్రత, కనీస కార్మిక చట్టాలు అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పునను సరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు.
అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని రంగాలలో ని పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో ఏఐసిటియు రాష్ట్ర నాయకులు కర్ర దానయ్య ,జి.శివాని, ఎం రాజు, నరసింహ,యాదగిరి ,బి.ఎల్.టి.యురాష్ట్ర నాయకులు ,కె.హెచ్.పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్,బిఎఫ్ టి యు నాయకులు ప్రసాద్,టియుసిఐ రాష్ట్రనాయకులు,ఎఐఎఫ్ టియు ,రాష్ట్ర,నాయకులు,మల్లేష్,రాష్ట్ర,నాయకులు,యకయ్య,టీ.ఎఫ్ .టీ.యూ,రాష్ట్రఉపాధ్యక్షులు పి.యాదగిరి,టీ,యస్,కే,పి,యస్, రాష్ట్ర అధ్యక్షులు, మైలరం,జంగయ్య, రాష్ట్ర నాయకులు, గ్యార సాలయ్య,యస్,ప్రభాకర్,కే,హెచ్,పి,యస్,రాష్ట్ర,నాయకులు,యం,వెంకటయ్య,టీ.వి.వి.యు,తెలంగాణ వ్యవసాయ వృతి దారుల సంఘం,రాష్ట్ర అధ్యక్షులు,డోలక్ యాదగిరి, పి.వి.కే.వి.రాష్ట్ర నాయకులు, శేక్ శావాలి, ఐ.ఎఫ్.టీ.యూ, జాతీయ నాయకులు, సునీత,ప్రగతీ శీల మహిళల సంఘం,రాష్ట్ర నాయకురాలు,మేకల రాజేందర్,గంగా శంకర్,బహుజన మున్సిపల్ యూనియన్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, యస్, డి,సైయ్యద్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.
అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్నిప్రైవేట్పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# వడ్ల లారి మాయం..ఆందోళన లో వ్యాపారి.

**కొల్లాపూర్, మే 20(ఈ రోజు తెలంగాణ ప్రతినిధి)**కొల్లాపూర్ నుండి లావు వడ్ల ను హైదరాబాద్ కు తరలిస్తున్న లారీ మాయం అవడం తో వడ్లను ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న వ్యాపారి ఆందోళన పడుతున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ( మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం) కేంద్రం లోని వ్యాపారి కిషోర్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని లారి అసోషియన్ నుండి కొల్లాపూర్ కు వచ్చిన రెండు లారిలకు హైదరాబాదు లోని లలిత రైస్ మిల్లు వారికి ఒక్కొక్క లారీలో 30%శీ% కింటాలు (దాదాపు ఆరు లక్షల రూపాయల విలువ గల) లావు వడ్ల ను లోడింగ్ చేసి శనివారం పంపారట.

కాగా అట్టి లారిలలో ఒక లారి ఆదివారం రోజు గమ్య స్థానం చేరుకోగా ,ఆ లారి కంటే ముందు వెళ్లిన 300 క్వింటాళ్ల వడ్ల లారీ గమ్యస్థానం చేరుకోక పోవడం తో సోమవారం నుండి వడ్లను లోడింగ్ చేయడానీ కి కొల్లాపూర్ కు లారి నీ పంపిన నాగర్ కర్నూల్ లారీ అసోసియేషన్ వారిని సంప్రదింపులు చేయగా అప్పటికిని లారీ ఆచూకీ లభించక పోవడం తో వడ్లను ట్రాన్స్పోర్ట్



చేసిన వ్యాపారి కిషోర్ ఆందోళన చెందుతున్న సంఘటన ఒకటి కొల్లాపూర్ లో వెలుగులోకి వచ్చినవి. వడ్లను ట్రాన్స్పోర్ట్ కొరకు నాగర్ కర్నూల్ నుండి కొల్లాపూర్ కు పంపించిన లారీ అసోసియేషన్ వాండ్లతో కలిసి వడ్ల వ్యాపారి కిషోర్ సోమవారం నుండి మాయమైపోయిన లారీ ఆచూకీ తెలుసుకొనుటకు అన్ని మార్గాల ద్వారా ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నా మాయమైపోయిన వడ్ల లారీ ఆచూకీ తెలియ రాలేదు. అంతే కాకుండా ఆ లారి డ్రైవర్ కం ఓనర్ సెల్ ఫోన్ కూడా సుచ్ ఆప్ లో ఉన్నదట. దీనితో ఆరు లక్షల రూపాయలు నష్ట పోవాల్సి వస్తుందని వడ్లను హైదరాబాదుకు ట్రాన్స్పోర్ట్ చేసిన వడ్ల వ్యాపారి కిషోర్ ఆందోళన చెందుతున్నారు.

కాగా వడ్లను కొల్లాపూర్ నుండి లారీలో లోడింగ్ చేసుకుని హైదరాబాద్కు వెళుతూ మాయమైపోయిన లారీ డ్రైవర్ వడ్ల ను తరలించడానికి లారి కి డీజిల్ కు కావాలంటే 20000 రూపాయలను కిషోర్ మాయమైపోయిన లారీ డ్రైవర్ అకౌంట్ కు ఫోన్ పే చేసారని, దాని ఆధారం గా కూడా మాయమైపోయిన లారీ ఆచూకీ తెలుసుకొనుటకు వ్యాపారి కిషోర్ చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడం తో వ్యాపారి కిషోర్ మరింత ఆందోళన చెందుతున్నారు.

# రైల్లో రెచ్చిపోయిన హిజ్రాలు..రూ. 10 వేలు లాక్కొని పరార్!

**సికింద్రాబాద్ మే 20. ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి**

రైల్లో హిజ్రాలు రెచ్చిపోయారు ఓ ప్రయాణికుడి నుంచి ఏకంగా రూ. 10వేలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన సికింద్రాబాద్ లో చోటుచేసుకుంది. వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న రైలులో సదురు ప్రయాణికుడి వద్ద డబ్బులు డిమాండ్ చేసిన వాళ్లు ఆపై అతని వద్ద పర్సు లాక్కున్నారు. అందులోని రూ.10 వేలు తీసుకొని అక్కడి నుంచి పరారయ్యారు. ఏంటీ దౌర్జన్యం అని ప్రశ్నిస్తే తోసేసి పరారయ్యారు.

**నలుగురు హిజ్రాలు అరెస్ట్**

బాధితుడి ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ పోలీసులు నలుగురు హిజ్రాలను అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరికి చెందిన సూర్య భాను ప్రకాష్, జనగామకు చెందిన విజయ్, భద్రాద్రి కొత్తగూడెంకు జిల్లాలకు చెందిన సాయికుమార్తో పాటు మరో మైనర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా పది నెలల క్రితం సూరారంలో రహదారులపై భిక్షాటన చేసే వారని పోలీసులు



తెలిపారు. కొంతకాలంగా రైళ్లలో బలవంతంగా హిజ్రాలు ఇలా డబ్బులు లాక్కుంటున్నారని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే పోలీసులు హెచ్చరించారు.

# కేంద్ర హెూం శాఖ నిఘా వైఫల్యం వల్లే పహల్గాం దాడి: విజయ రాములు

**వనపర్తి జిల్లా. పానగల్. ఈరోజు తెలంగాణ. మే 20**కేంద్ర హెూం శాఖ నిఘా వైపల్యం వల్లే కాశ్మీర్ వహల్గాం ఉగ్రదాడి లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ఆరోపించారు. పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లిలో సిపిఐ పానగల్ మండల 18వ మహాసభను శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి విజయ రాములు ఆవిష్కరించారు. ఉగ్రవాదులను హతమార్చాలని పౌరుల జోలికి వెళ్ళవద్దని సిపిఐ సూచిస్తే ఆర్ఎస్ఎస్ బిజెపి నేతలు విమర్శలు చేశారని, మన దేశ వ్యవహారాల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంపు జోక్యం చేసుకొని శాంతింప చేసామని చెబుతున్నారని ఇది దేశ సార్వభౌమత్వానికి అవమానం అన్నారు. ఏడు రాష్ట్రాల్లో ఆపరేషన్ కంగారు పేరుతో దేశ ఆదివాసులను హతమారుస్తున్నారని విమర్శించారు.మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. కమ్యూనిస్టులుగా ప్రజలకు చేరువగా వారి సమస్యల కోసం పోరాడాలు ఉన్నారు. పార్టీని విస్తరించాలన్నారు. ముందుగా గ్రామంలో ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఎర్ర చీరలు టీ షర్టులు ధరించి నాయకులు కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

**వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలి: ఎస్ఎండి ఫయాజ్**

వచ్చే నెలలో స్థానిక సంస్థలఎన్నికలు రాబోతున్నాయని సిపిఐ బలమున్న అన్నిచోట్ల పోటీ చేసి గెలవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ



సభ్యుడుఎస్ ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు. పానుగల్ మండల మహాసభల్లో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. వందేళ్లుగా అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారన్నారు. నిజాం నవాబు పీడని విరగడ చేసిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. అంత గొప్ప పార్టీలో ఉన్నందుకు కమ్యూనిస్టులుగా గర్వించాలన్నారు. ప్రజలకు చేరువై ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి ఉన్నారు. సిపిఐ నేతలు కళావతమ్మ ,శ్రీరామ్, గోపాలకృష్ణ, సురేష్, కుతుబ్, రమేష్, దంగు కుర్మయ్య, కాకం బాలస్వామి, కృష్ణవేణి, వంక గోపాలు, ఎం కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



**జవహర్ నగర్ కాప్రా. ఈరోజు తెలంగాణ. మే 20**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో గల దొండతోట ట్రాన్స్ఫార్మర్ ఫెన్సింగ్ లేక ప్రమాదకరంగా మారింది.స్కూల్ పిల్లలకు ఎండాకాలం సెలవులు కావడంతో రోడ్ల మీద ఆడుకుంటూ ట్రాన్స్ ఫార్మర్ కు తగిలినచో ఏదైనా ప్రమాదం జరుగును.ఇప్పటికే జవహర్ నగర్ లో వీధి బల్బులు వెలిగేది అంతంత మాత్రమే, అంతేకాకుండా సాయంత్రం సమయంలో ఏవైనా పశువులు ట్రాన్స్ఫార్మర్లకు తగిలిన పెద్ద ప్రమాదమే జరుగుతుంది. కావున ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్న కాలనీ ప్రజలు. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూరా ఫెన్సింగ్ లేకపోవడంతో ఏ క్షణాన ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.కాబట్టి ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ తీగలు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్న కాలనీ వాసులు.

# కొల్లాపూర్ లోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించిన న్యాయమూర్తులు..



**కొల్లాపూర్, మే 20. (ఈ రోజు తెలంగాణ)** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం లోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ను నసీం సుల్తానా( సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్ కర్నూల్ ) కొల్లాపూర్ మండల న్యాయ సేవా అధికార సంఘం చైర్మన్ , కొల్లాపూర్ మున్సిప్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి డి. ఉపనిషద్వానీ లు మంగళవారం రోజు ఆకస్మికము గా సందర్శించారు.

ఈ సందర్భం గా వృద్ధాశ్రమం లో ఆశ్రయము పొందుతున్న వృద్ధులను కలుసుకొని వారికి ఏమైనా సమస్యలుంటే న్యాయ సేవ అధికారిక సంఘం దృష్టికి తీసుకు వస్తే వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తూ తగిన న్యాయం చేస్తామని వృద్ధులకు న్యాయమూర్తులు తెలియజేశారు.

వృద్ధాశ్రమం లోని వృద్ధులను కలుసుకొన్న న్యాయమూర్తులు నసీం సుల్తానా, ఉపనిషద్వాని లు ఆశ్రమం లోని వృద్ధులకు బిస్కెట్ లను పంపిణీ చేశారు.

న్యాయమూర్తుల వెంట వృద్ధాశ్రమ నిర్వాహకులు బాపనపల్లి కృష్ణమోహన్, ఆశ్రమ నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

# హిమంత పాలనలో నేరాల చిక్కుముడి

అసోంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో ప్రభుత్వం నేరాల రేటును తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించిందని తరచు చెబుతూనే ఉంది. ఇందుకు బలమైన పోలీసింగ్ చర్యలను ఉటంకిస్తోంది. అయితే, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్లో పహల్గాంలో టెర్రరిస్ట్ దాడి వంటి సంఘటనల తర్వాత అసమ్మతి వ్యక్తం చేసిన వారి అరెస్టులతోపాటు, శాంతిని గొప్పగా ప్రదర్శించడానికి కొద్దిగా మాత్రమే కేసుల నమోదును రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపణలు వచ్చాయి. అందువల్ల స్పష్టమైన చిత్రం తెలియాలంటే, అసోం లో నేరాల ధోరణులు, ప్రభుత్వ విధానాలు, దాని చర్యల సామాజిక చిక్కులను విమర్శనాత్మకంగా పరిశీలించాలి. అందుకు అందుబాటులో ఉన్న డేటా, నివేదికలే వాడుకోవాలి. అసోంలో నేరాల రేటు తగ్గుదల గురించి ముఖ్యమంత్రి బిశ్వ శర్మ పదేపదే హైలైట్ చేశారు. ఆయన ప్రకటన ప్రకారం లక్ష జనాభాకు నేరాల రేటు 2020లో 349 ఉండగా, 2024లో 139కి తగ్గింది. అంటే 60% తగ్గిందన్నమాట.మొత్తం నమోదైన క్రిమినల్ కేసులు 2020లో 1,21,609 ఉంటే, 2024లో 50,215 కి తగ్గాయని అదేకాలంలో చార్జిషీట్ రేటు 44.8% నుంచి 66.7 శాతానికి, నేరారోపణ రేటు 5.5% నుంచి 25 శాతానికి పెరిగిందని తెలుస్తోంది. మహిళలపై నేరాలు బాగా తగ్గాయి. 2020లో 26,352 కేసులు ఉండగా, 2024లో 5,555కి తగ్గాయి. బాల్యవివాహాలను కఠినంగా అరికట్టారు. కేసుల నమోదు 2020లో 138 నుంచి 2023 లో 5,498కి పెరిగాయి. అదనంగా అసోం పోలీసులు 2020 నుంచి రూ. 2,885 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. 2024లోనే 3,323 మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులు నమోదు చేశారు. అయితే ఈ గణాంకాలపై వివాదాలు లేకపోలేదు. నమోదైన కేసుల సంఖ్య తగ్గుదల, వాస్తవంగా జరిగిన నేరాల కంటే తక్కువగా ఈ నివేదికలు ఉన్నాయని విమర్శకులు వాదిస్తున్నారు.నేరాల సంఖ్యలను తగ్గించి, కేసుల నమోదునూ పరిమితం చేయాలని పోలీసు స్టేషన్లకు ముందే సూచించారనే ఆరోపణలున్నాయి. ఇది సెలెక్టివ్ పోలీసింగ్పై వ్యక్తమవుతున్న ఆందోళనలకు అద్దంపడుతోంది. ఉదాహరణకు 2024 నివేదిక ప్రకారం శర్మ పదవీకాలంలో మొదటి 15 నెలల్లో 171 కేసులు నమోదయ్యాయి. ఫలితంగా 56 మంది మరణించారు. 139 మంది గాయపడ్డారు. అయితే చట్టవిరుద్ధమైన చర్యలు, నేరాల నివేదికలపై వాటి ప్రభావం గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రశాంత భూషణ్ వంటి న్యాయవాదులు నకిలీ ఎన్కౌంటర్లు అని విమర్శించిన ఈ ఎన్కౌంటర్లు, దొంగతనం, గృహహింస లేదా దోపిడీ వంటి రోజువారీ నేరాల దర్యాప్తును తప్పుదోవపట్టిస్తున్నాయి. ఈ ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్టు పరిశీలన, అసోంలో చట్టం అమలులో పారదర్శికతను, జవాబుదారీతనంతో తలెత్తే సమస్యలను నొక్కి చెబుతోంది. అంతే కాకుండా, మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వం ప్రకటిస్తుండగా, 2025 మొదటి రెండు నెలల్లో అసోంలో 121 అత్యాచార కేసులు నమోదయ్యాయి.2024లో 1,019 కేసులు, 2023లో 989 కేసులు, 2022 లో 1,113 కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్యలు 2021, 2020లో వరుసగా 1,733, 1657 కేసుల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, మహిళలపై నేరాలు నిరంతర సవాలుగా కొనసాగుతున్నాయని సూచిస్తున్నాయి. బాల్యవివాహాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ప్రశంసనీయమే. అయినా, ముఖ్యమైన సమస్యలను మరుగున పడేటట్లు చేస్తోంది. ఉదాహరణకు అసోంలో సంభవించిన వరదలలో 2024లో 113 మంది చనిపోగా, 3.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. విస్తృత ప్రజాభద్రతా చర్యల అవసరాన్ని హైలైట్ చేస్తోంది. పోలీసులు కేవలం రాజకీయ భద్రతలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కన్పిస్తోంది. ఈ వక్రీకరణ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజల భద్రత కన్నా విమర్శకుల నోరు మూయించడంపైనే పోలీసులు ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని అనిపిస్తోంది. పహల్గాం ఊచకోత, సామాజిక సమీకరణలు జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఏప్రిల్ 22న టెర్రరిస్టుల దాడి, 26 మంది పౌరులు, ముఖ్యంగా హిందూ పర్యాటకుల హత్య అసోం లో తీవ్రప్రభావాన్ని చూపింది.లష్కరే తోయిబా అనుబంధ సంస్థగా అనుమానిస్తున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) దుండగులు జరిపిన దాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రగిల్చింది. భద్రతా చర్యల సమీక్షను తీవ్రతరం చేసింది. అసోంలో ప్రభుత్వం తన సంతాపాన్ని వ్యక్తం చేయడమే కాక, బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించింది. అయితే, ఈ దాడికి సంబంధించి జాతీయ వ్యతిరేక ప్రకటనలు, పాక్ అనుకూల ప్రకటనలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు వివాదాస్పదంగా మారాయి. ఏప్రిల్ 28వ తేదీలోగానే పాక్ను సమర్థించిన లేదా ప్రభుత్వ భద్రతా చర్యలను విమర్శించినందుకు అసోం పోలీసులు ఎఐయుడిఎఫ్ ఎంఎల్ఏ అమీనుల్ ఇస్లాం సహా 27 మందిని అరెస్ట్ చేశారు. పహల్గాం, 2019 పుల్వామా దాడులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలు అని ఆరోపించినందుకు ఇస్లాంపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ధధీచి డింపుల్ వంటి వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమే కాక, పలువురిని అరెస్ట్ చేశారు.ముఖ్యమంత్రి శర్మ ఈ అరెస్టులను సమర్థించుకుంటూ, అసోం సర్కార్ పాక్కు మద్దతు ఇవ్వడాన్ని సహించబోదని, నేరాలకు అలవాటుపడిన వారిపై జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ)ను ప్రయోగిస్తుందని స్పష్టంగా ప్రకటించారు. ప్రభుత్వం ఈ అరెస్టులను, అసమ్మతివాదులను అణచి వేసేందుకు, ముఖ్యంగా ముస్లింలను టార్గెట్ చేసుకుని సామాజిక విభజనను పెంచుతోందని, దీని ద్వారా సామాజిక అంతరాలను మరింత పెంచుతోందని సోషల్ మీడియాలో విమర్శకులు ఆరోపించారు. సిఎం శర్మ చర్యలు దుర్మార్గపు ఇస్లామోఫోబియాను ప్రతిబింబిస్తున్నాయని, 58 అరెస్టులు యుద్ధ వ్యతిరేక వ్యాఖ్యలు, ప్రభుత్వ విమర్శలకు సంబంధించినవని ఎక్స్లో పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కలపై స్వతంత్ర ధ్రువీకరణలు లేకపోయినా అతిని హైలైట్ చేస్తోంది. ఇక్కడ భిన్నాభిప్రాయాలను జాతివ్యతిరేకత ముద్రవేస్తున్నారు. విమర్శకులను దేశద్రోహులుగా చిత్రీకరించే శర్మ వాక్చాతుర్యం మెజారిటీ భావాలను ప్రోత్సహించవచ్చు. సుప్రీం కోర్టు దేశద్రోహం ఆరోపణలకు సంబంధించి నిర్దుష్టమైన పరిమితులు పేర్కొంది. హింసను ప్రేరేపించినట్లు ఉంటేనే దేశద్రోహంగా భావించాలని పేర్కొంది.

ానీ, పోలీసులు ఈ అంశంతో సంబంధం లేని కేసులలో అభియోగాలు నమోదు చేస్తూనే ఉన్నారు. పహల్గాం దుర్ఘటన తర్వాత 2025లో జరిగిన అరెస్టులు యుద్ధ వ్యతిరేక లేదా శాంతి కోరుకునే వాదనతో కూడిన వ్యాఖ్యలతో సహా అన్నీ దేశ వ్యతిరేక కార్యకలాపాలుగానే పరిగణించడాన్ని సూచిస్తున్నాయి. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై అంతర్జాతీయ ప్రమాణాలను ఉల్లంఘించడమే. అసోంలోని విభిన్న వర్గాలను ఏకంచేయాలనే శర్మ వాదన, ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి లక్ష్యాలకు విరుద్ధంగా ఉంది. స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం భావనలపై అణచివేత, నేరాలను తగ్గించి చూపే నివేదికలు, ప్రజాస్వామ్య సూత్రాలను దెబ్బతీసి, 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రం లో అశాంతిని రేకెత్తించే ప్రమాదం ఉంది. అసోం ఎంతో శాంతియుతంగా ఉందని చిత్రీకరించేందుకు, కొన్ని కేసులను నమోదు చేయవద్దని ఆదేశాలు వచ్చాయనే ఆరోపణ ఆందోళన కలిగిస్తోంది.

అందిన డేటా ఈ అంశాన్ని నిర్ధారించకపోయినా, నమోదైన కేసులు మాత్రం బాగా తగ్గాయి. 2020లో 1,21,609 కేసులు నమోదైతే, 2024లో 50,215 కేసులో నమోదు కావడం నిజంగా కేసులు తగ్గాయా లేక కొన్ని కేసులనే నమోదు చేస్తున్నారనే వాదనను ప్రతిబింబిస్తున్నదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2022 ఎన్సిఆర్బి నివేదిక ప్రకారం అసోంలో నేరాల రేటు పెరగడానికి కారణం ముఖ్యంగా మహిళలపై నేరాల సంఖ్య పెరగడం. గతంలో డేటా వాస్తవ నేరాల స్థాయిని సూచిస్తోంది. అకస్మాత్గా నేరాల తగ్గుదల ఫిర్యాదులను బాగా వడపోస్తున్నారని సూచిస్తోంది. ముఖ్యంగా చిన్న నేరాలను నమోదు చేసి ఉండకపోవచ్చు. ఇదే నిజమైతే పోలీసులు, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతింటుంది.బాధితులు నేరాలపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకంజ వేయవచ్చు. ఎందుకంటే వారి కేసులను నమోదు చేయకపోవచ్చు. ఫలితంగా రిపోర్ట్ కాని నేరాల సంఖ్యపెరిగి అడ్డూఆపూ లేని నేరాలకు దారితీయవచ్చు.అసోం సిఎం శర్మ పాలనలో నేరాల తగ్గింపు వ్యూహానికి మూలస్తంభం బలమైన, రాజీలేని పోలీసింగ్ అని స్పష్టమైంది. ఇందులో అక్రమరవాణాదారుల నుంచి స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విధ్వంసం వంటి కార్యక్రమాలు హైలైట్. 2021లో మాదకద్రవ్యాలపై బుల్డోజర్ నడపడం వంటి కార్యక్రమాలలో సిఎం వ్యక్తిగతంగా పాల్గొన్నారు. తరచు నిర్దిష్ట వర్గాలకు చెందిన నేరస్థులను లక్ష్యంగా చేసుకుంటూ పోలీసులు సాగించిన ఎన్కౌంటర్ల సరళి మానవ హక్కులకు పాల్పడ్డారనే విమర్శలకు తావు ఇచ్చింది. 2021లో జాతీయ మానవహక్కుల కమిషన్కు వచ్చిన ఫిర్యాదులో అసోం పోలీసులు నకిలీ ఎన్కౌంటర్లు చేశారని, నిర్బంధించిన వారిని అనుమానాస్పద పరిస్థితుల్లో కాల్చి చంపారనే ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం దూకుడు వైఖరి కొన్ని నేరాల సంఖ్య తగ్గించడంలో ప్రభావం చూపినా, ప్రజల్లో అనమ్మకాన్ని పెంచవచ్చు.సమాజాలనూ దూరం చేయవచ్చు. పహల్గాం దాడి తర్వాత జరిగిన అరెస్టులు, ముఖ్యంగా ముస్లింలు, ప్రతిపక్ష నాయకుల అరెస్టులు, రాజకీయ దురుద్దేశంతో చేసినవేననే విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం భద్రతా వైఫల్యాలను సరిదిద్ది, సమస్యలను పరిష్కరించకుండా విమర్శకుల నోరునొక్కడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ధోరణి మతపరమైన ఉద్రిక్తతలను పెంచే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వివిధ జాతులు, మత వైవిధ్యపరమైన చరిత్రగల రాష్ట్రంలో పహల్గాం ఊచకోతకు ప్రతిస్పందనగా జాతీయ భద్రతపట్ల ప్రభుత్వం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నది. అయితే కొన్ని వర్గాలను టార్గెట్ చేయడం, సామాజిక అంతరాలను మరింత పెంచుతుంది

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..



# రాజస్థాన్ రాయల్‌గా..
# ఆఖరి మ్యాచ్‌లో చెన్నైపై ఘన విజయం















రాజస్థాన్ రాయల్‌గా.. ఆఖరి మ్యాచ్‌లో చెన్నైపై ఘన విజయం ఐపీఎల్-18లో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్ ఘనంగా ముగించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 57, 4ఫోర్లు, 4సిక్సులు), శాంసన్ (41), జైస్వాల్ (36) దంచేశారు. ఐపీఎల్-18లో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్ ఘనంగా ముగించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 57, 4ఫోర్లు, 4సిక్సులు), శాంసన్ (41), జైస్వాల్ (36) దంచేశారు. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఆయుష్ మాత్రె (43), డెవాల్డ్ బ్రెవిస్ (42), శివమ్ దూబె (39) రాణించడంతో 20 ఓవర్లలో 187/8 స్కోరు చేసింది. రాజస్థాన్ బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్ (3/29), యుధ్వీర్ సింగ్ (3/47) రాణించారు. ఛేదనను రాజస్థాన్ ధాటిగానే ఆరంభించింది.

జైస్వాల్ ఆరంభం నుంచే బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డా నాలుగో ఓవర్లో అన్షుల్ అతడిని క్లీన్‌బౌల్డ్ చేసి చెన్నైకి తొలి బ్రేక్ ఇచ్చాడు. కానీ అతడి స్థానంలో వచ్చిన సారథి శాంసన్, కుర్రాడు సూర్యవంశీ చెన్నై బౌలర్లను ఆటాడుకున్నారు. ఇద్దరూ రెండో వికెట్‌కు 58 బంతుల్లో 98 పరుగులు జోడించారు. కానీ ఈ ఇద్దరూ నాలుగు బంతుల వ్యవధిలోనే నిష్క్రమించినా..ధృవ్ జురెల్(12 బంతుల్లో 31 నాటౌట్, 2ఫోర్లు, 3సిక్సులు)ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. చెన్నై బౌలర్లను ఉతికి ఆరేస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. హెట్‌మైర్(12 నాటౌట్) జతగా రాజస్థాన్‌కు జురెల్ ఘన విజయాన్ని కట్టబెట్టాడు.

# భారత్-టర్కీ సంబంధాలు.. దశాబ్దాల చరిత్ర, కొత్త ఉద్రిక్తతలు.. ఎందుకిలా..?

%భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ శత్రుదేశం పాకిస్తాన్‌కు శక్తివంతమైన డ్రోన్లను అందజేసిన టర్కీ (తుర్కియే)పై భారతీయులందరికీ ఆగ్రహం పెల్లుబుకింది. కోవిడ్-19 సమయంలో వ్యాక్సిన్లు అందజేసినా.. భారీ భూకంపం అతలాకుతలం చేసినప్పుడు అడగకుండానే సహాయం అందజేసినా.. ఏమాత్రం విశ్వాసం చూపని ఆ దేశంపై భారత సమాజం తీవ్రస్థాయిలో మండిపడింది. టర్కీ(తుర్కియే) వ్యవహారశైలి గురించి భారతీయుల్లో చాలా మందికి ఇంకా తెలియని విషయాలు చాలా ఉన్నాయి. కానీ భారత ప్రభుత్వానికి, పాలకులకు ఆ దేశం దుష్ట వైఖరి గురించి ముందు నుంచే తెలుసు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైనిక కూటమి "నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్" (%చీూఊ%)లో సభ్యదేశమైన టర్కీ (తుర్కియే)తో భారత్ సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. దశాబ్దాలుగా టర్కీ పాకిస్తాన్‌తో బలమైన సంబంధాలు కలిగిన ఆ దేశం.. కాశ్మీర్ సమస్యపై భారతదేశాన్ని ఇరకాటంలో పడేసే ప్రయత్నమే మొదటి నుంచి చేస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు భారతదేశం గట్టిగా ప్రతిస్పందిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్-టర్కీ సంబంధాల చరిత్రను, ఇటీవలి పరిణామాలను కాస్త లోతుగా విశ్లేషిద్దాం.

పశ్చిమ ఆసియాలో అత్యంత శక్తివంతమైన దేశాలలో టర్కీ ఒకటి. ఇది %చీూఊ% సభ్యదేశం మాత్రమే కాదు.. %వి%1 ట్రిలియన్ డాలర్లకు పైగా %+ఊ%తో ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి. ప్రపంచ రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే భారత్ మరియు టర్కీ మధ్య సంబంధాలు మొదటి నుంచీ సంక్లిష్టంగానే ఉన్నాయి. 1918లో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత, ఓడిపోయిన ఒట్టోమన్ సామ్రాజ్యం కూలిపోయే ప్రమాదంలో పడింది. ఒట్టోమన్ కాలిఫ్ స్థానం ప్రమాదంలో పడింది. దీనిని ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆధ్యాత్మిక నాయకత్వంగా భావించారు. భారతదేశంలోని ముస్లిం నాయకులు, నాటి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (%×చీజ%) మద్దతుతో కాలిఫ్‌ను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఖిలాఫత్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమం విఫలమైనప్పటికీ, టర్కీలో భారతదేశం పట్ల సద్భావన ఏర్పడేలా చేసింది.

అయితే 1947లో భారత్-పాకిస్తాన్ విభజన తర్వాత ఈ సద్భావన పాకిస్తాన్‌కు బదిలీ అయింది తప్ప భారతదేశానికి కాదు. రెండు దేశాల మధ్య రెండు ప్రధాన సమస్యలపై విభేదాలు ఏర్పడ్డాయి: అందులో మొదటిది కోల్డ్ వార్ కాగా.. రెండోది కాశ్మీర్ సమస్య.

కోల్డ్ వార్ సమయంలో నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అటు అమెరికా, ఇటు సోవియట్ యూనియన్‌లలో ఏదో ఒక పక్షాన చేరకుండా అలీన విధానాన్ని ఎంచుకున్న విషయం తెలిసిందే. అయితే టర్కీ %చీూఊ%లో చేరి, సోవియట్‌లకు వ్యతిరేకంగా అమెరికా మిత్రదేశంగా మారింది. 1955లో మధ్యప్రాచ్యంలో కమ్యూనిజాన్ని ఎదుర్కోవడానికి ఏర్పాటైన బాగ్దాద్ ఒడంబడికలో టర్కీ, పాకిస్తాన్ రెండూ సభ్యదేశాలుగా ఉన్నాయి. ఇది భారతదేశాన్ని ఆందోళనకు గురిచేసింది. 1954లో టర్కీ పాకిస్తాన్‌తో ఒక ముఖ్యమైన రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ తర్వాత నుంచి పాకిస్తాన్‌తో టర్కీ మరింత సన్నిహితంగా వ్యవహరించడం మొదలుపెట్టింది. భారతదేశం ఆ దేశంతో సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నాలు చేసినప్పటికీ ఆశించినట్టుగా ముందుకు సాగలేదు.

పాకిస్తాన్‌తో టర్కీ సన్నిహితంగా మారడంతో, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం ప్రారంభించింది. 1965, 1971 భారత్-పాక్ యుద్ధాలలో టర్కీ పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చింది. దీనికి ప్రతిగా, భారతదేశం టర్కీతో సరిహద్దు వివాదం కలిగిన సైప్రస్‌కు మద్దతు ఇవ్వడం ప్రారంభించింది. 1986లో కోల్డ్ వార్ ముగియడంతో పరిస్థితులు కొంత మారాయి. టర్కీ మధ్యవర్తి ప్రధాని తుర్గుత్ ఓజల్ భారతదేశాన్ని సందర్శించి, సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించారు. ఓజల్ నాటి భారత ప్రధాని రాజీవ్ గాంధీ కాశ్మీర్, సైప్రస్ సమస్యలపై ఉద్రిక్తతలను నివారించడానికి అంగీకరించారు. దీంతో రెండు దేశాలు ఆర్థిక, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకున్నాయి. 1991లో టర్కీ ఆర్గనైజేషన్ ఫర్ ఇస్లామిక్ కోఆపరేషన్ (%నా×జ%) వేదికపై కాశ్మీర్ సమస్యను లేవనెత్తడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, సంబంధాలు కొంత మెరుగుపడ్డాయి. 2000లో టర్కీ ప్రధాని బులెంట్ ఎసెవిట్ భారతదేశాన్ని సందర్శించారు. టర్కీ విశ్లేషకుడు సెల్కుక్ కోలాకోగ్లు ప్రకారం, ఎసెవిట్ "ప్రో-ఇండియా" నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు. ఎసెవిట్ కాశ్మీర్ సమస్యపై తటస్థ వైఖరి తీసుకున్నారు. పాకిస్తాన్ సైనిక నియంత పర్వేజ్ ముషారఫ్‌తో పెద్దగా సంబంధాలు పెట్టుకోలేదు. దీంతో భారత్-టర్కీ సంబంధాలు కాస్త మెరుగుపడ్డాయి. 2003లో భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి టర్కీని సందర్శించారు. అయితే ఈ మెరుగుదల ఎక్కువ కాలం నిలవలేదు. 2003లో రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ టర్కీ ప్రధానిగా ఎన్నికైన తర్వాత, ఆయన ప్రభుత్వం మొదట భారతదేశంతో సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించింది. 2008లో ఎర్డోగాన్ భారతదేశాన్ని సందర్శించారు. కానీ 2008 తర్వాత ఎర్డోగాన్ టర్కీని పాకిస్తాన్‌తో మరింత సన్నిహితం చేశారు. టర్కీ ఇస్లామిక్ దేశాలతో సహకరించాలని ఆయన విశ్వసించారు. దీనితో టర్కీ కాశ్మీర్ సమస్యపై గట్టి వైఖరి తీసుకుంది. అంతర్జాతీయ వేదికలపై ఈ సమస్యను లేవనెత్తింది. పాకిస్తాన్‌తో రక్షణ సంబంధాలు కూడా విస్తరించాయి. మిస్సైల్స్, సబ్‌మెరైన్స్, డ్రోన్‌లలో సహకారం పెరిగింది. 2017లో ఎర్డోగాన్ భారతదేశాన్ని సందర్శించినప్పటికీ సంబంధాలు మెరుగుపడలేదు.

2019లో భారతదేశం కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసిన తర్వాత, టర్కీ ఐక్యరాష్ట్ర సమితిలో ఈ సమస్యను లేవనెత్తడం ద్వారా భారతదేశాన్ని కలవరపరిచింది. ఈ వ్యాఖ్యల కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ టర్కీ సందర్శనను రద్దు చేసుకున్నారు. తాజాగా ఈ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్న భారతదేశం.. "ఆపరేషన్ సిందూర్" పేరుతో చేపట్టిన చర్యను టర్కీ ఖండించింది. అంతేకాక భారత సైన్యం వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఆపరేషన్‌లలో టర్కీ తమ డ్రోన్లను పాకిస్తాన్‌కు అందజేసి, భారత్‌పై దాడులకు ఉపయోగించింది.

ఈ పరిణామాల నేపథ్యంలో భారతదేశం టర్కీతో కొన్ని విద్యా, వ్యాపార సంబంధాలను తెంచుకుంది. టర్కీ వస్తువులను, ఆ దేశంలో పర్యాటకాన్ని బహిష్కరించాలని పిలుపులు పెరుగుతున్నాయి. అదేవిధంగా భారతదేశం టర్కీ ప్రాంతీయ ప్రత్యర్థులైన గ్రీస్, ఆర్మేనియా, సైప్రస్‌తో సంబంధాలను బలోపేతం చేసింది. ఆర్మేనియాకు రాకెట్ లాంచర్లు, వెపన్ లొకేటింగ్ రాడార్లు, ఆర్టిలరీ సిస్టమ్స్ సరఫరా చేయడం ద్వారా భారతదేశం టర్కీకి సవాలు విసిరింది. ఇది టర్కీని అసంతృప్తికి గురిచేసింది.

టర్కీ కాశ్మీర్, పాకిస్తాన్‌పై తన విధానాన్ని సవరించుకోకపోతే, భారత్-టర్కీ సంబంధాలు భవిష్యత్తులో మెరుగుపడే అవకాశాలు ఏమాత్రం లేవు. ఈ ఉద్రిక్తతలు భారతదేశ భౌగోళిక రాజకీయ వ్యూహంపై ప్రభావం చూపనున్నాయి. అలాగే టర్కీ ప్రాంతీయ ప్రత్యర్థులకు సహకారం అందించడం ద్వారా భారతదేశం ఈ సవాలును ఎదుర్కోవడానికి సన్నద్ధమవుతోందని అర్థం చేసుకోవచ్చు.



# దేశానికి ద్రోహులు.. ఇంట్లో మాత్రం శుద్ధపూసలు.. వెలుగులోకి సంచలనాలు..!

ఒకడేమో దేశంపై కుట్ర చేశాడు. మానవ బాంబులను ఉపయోగించి వీలైనంత మందిని హతమార్చేందుకు ప్లాన్ చేశాడు. మరొకడు యాంటీ ఇండియా గ్రూపులో చేరి దేశంపై సైబర్ వార్‌కు దిగాడు. మరో కిలాడీ లేడీ.. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రు దేశానికి అమ్మేసింది.%ఒకడేమో దేశంపై కుట్ర చేశాడు. మానవ బాంబులను ఉపయోగించి వీలైనంత మందిని హతమార్చేందుకు ప్లాన్ చేశాడు. మరొకడు యాంటీ ఇండియా గ్రూపులో చేరి దేశంపై సైబర్ వార్‌కు దిగాడు. మరో కిలాడీ లేడీ.. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రు దేశానికి అమ్మేసింది. ఇలాంటి 17 మంది దేశద్రోహులను గుర్తించిన పోలీసులు.. మిగిలిన వారి జాడ వెలికితీసే పనిలో పడ్డారు. అయితే కరుడు గట్టిన ఈ ద్రేశద్రోహులను.. శుద్ధపూసలని చెబుతున్నారు వారి కుటుంబ సభ్యులు. హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో సిరాజ్, సమీర్ అనే యువకులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు వారినుంచి ఉగ్ర సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పేలుళ్ల కుట్రపై దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐసిస్ భావజాలానికి ఆకర్షితులై పేలుళ్లకు సిద్ధపడ్డారు సిరాజ్, సమీర్. తన ఉనికిని చాటుకునేలా జనసాంద్రత ఎక్కువగా ఉన్నచోట భారీ పేలుళ్లకు కుట్ర చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా సేకరిస్తున్నారు ఎన్ఐఏ అధికారులు. అయితే ఇంత జరుగుతున్నా కూడా తన తమ్ముడు అమాయకుడని చెబుతోంది సమీర్ సోదరి ఆలియా. అతడికి లిఫ్ట్‌ను రిఫేర్ చేయడంతో తప్ప మరో విషయం తెలియదని వాపోతోంది. మరోవైపు వీడియోల మాటున విదేశీ గూఢచర్యం చేస్తూ పట్టుబడింది జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్. పాక్ ఏజెంట్లతో డీల్స్ కుదుర్చుకుని దేశ రహస్యాలను అమ్మేసింది. ఈమె కేసును విచారించే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పెహల్గామ్ ఘటన వెనుక కూడా ఈమె హస్తం ఉందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో సబ్ స్క్రైబర్స్‌నే కాదు పుట్టిన నేలనూ, కన్నవారినీ అడ్డంగా, నిలువునా మోసం చేసింది ఈ దేశద్రోహి. అయితే ఇంత చేసినా తన కుమార్తెపై ఇసుమంతైనా అనుమానం రాలేదంటున్నాడు ఆమె తండ్రి హరీష్. ఆమె ఢిల్లీ వెళ్లి వస్తున్నట్టు తనకు తెలుసు తప్ప.. పాకిస్తాన్‌కు వెళ్లిన విషయమే తనకు తెలియదంటున్నాడు. జ్యోతి, సమీర్, సిరాజ్‌లే కాదు నిత్యం మనతోనూ ఉండి మనపైనే కుట్రలు చేస్తున్నారు అనేక మంది దేశద్రోహులు. మన మధ్యనే మన చుట్టూ ఉంటూ.. నిశ్శబ్దంగా ఎవరి పనుల్లో వాళ్ళు ఉంటున్నారు. అయితే అదను చూసి దేశంపై దాడికి దిగుతున్నారు. ఇదే క్రమంలో సైబర్ టెర్రరిస్ట్‌గా మారిన జాసిమ్ అన్సారీ అనే వ్యక్తిని గుజరాజ్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యాంటీ ఇండియా గ్రూపులో చేరి ప్రభుత్వ వెబ్‌సైట్ల్‌పై సైబర్ దాడులు చేశాడు ఈ దేశద్రోహి. ప్రస్తుతం ఇలాంటి ద్రోహుల జాడ కనిపెట్టే పనిలో పడ్డాయి భద్రతా దళాలు. శత్రుదేశంతో చేతులు కలిపి దేశంలో కుట్రలు చేస్తున్న ఇలాంటివారిని వలవేసి పట్టుకుంటున్నారు

